ప్రజాశక్తి
శనివారం 7 డిసెంబరు, 2024
5
శ్రీకాకుళం

డిఎస్‌పిగా మూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి డిఎస్‌పిగా డి.ఎస్.ఆర్. వి.ఎస్.ఎన్.మూర్తి తన కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టం వ్యతిరేక చర్యలు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రలకు ఎక్కడ విఘాతం కలగకుండా పనిచేస్తానని తెలిపారు. గత అనుభవంతో పనిచేయడానికి వీలుగా ఉంటుందన్నారు. గతంలో సిఐగా, ఎస్‌ఐగా పనిచేశానని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధ్యతలను స్వీకరిస్తున్న డిఎస్‌పి మూర్తి

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు ఒక మంచి వేదిక అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సరుబుజ్జిలిలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే రవికుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సదస్సులు జనవరి 8 వరకు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో సివిల్ సమస్యలు ఉంటే గ్రామ పెద్దల ద్వారా, కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతిఒక్క రైతూ బాధ్యత గల పౌరుడిగా నీటి తీరువా చెల్లించాలని కోరారు. భూ బదలాయింపులు కాకుండా ప్రతిఒక్కరూ భూములను విక్రయించిన ఏ ఇతర కారణాలతో బదలాయింపు చేసిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. భూ హక్కుల వివరాలను గ్రామాల్లో ప్రజలకు అధికారులు తెలియజేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. చెరువులు కాలువలు చెరువు గర్భాలు కాలువ గట్టుపై పట్టాలిచ్చే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నారు. ఎవరైనా అటువంటి చోట స్థలాలు ఆక్రమిస్తే వెంటనే ఆయా స్థలాలను ఖాళీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదనరావు, ఎంపిడిఒ ఎం.పావని తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపు పరిశీలన

మండలంలోని పురుషోత్తపురం గ్రామ శివారున వంశధార నది పరివాహక ప్రాంతంలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును కలెక్టర్ పరిశీలించారు. ముందుగా గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. తిరుగు ప్రయాణంలో మార్గంమధ్యలో ఉన్న ఇసుక ర్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నదిలో ఇసుక తవ్వకాలు నిర్వహించాలని ఆదేశించారు. కూలీలకు ఉపాధి కల్పించే విధంగా కూలీలతో తవ్వించాలన్నారు. ఇసుక తవ్వకాలు ర్యాంపు పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉండడం ఇసుక తరలించే వాహనాలకు బిల్లులు అందించడం ఈ సందర్భంగా గుర్తించారు. ఇసుక తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక ర్యాంపుకు రోజు వారి వచ్చే వాహనాలపై ఆరా తీశారు. అలాగే అక్కడ ఉన్న లారీ డ్రైవర్లతో మాట్లాడి తవ్వకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వాహనదారుల నుంచి ఎవరైనా అక్రమ వసూళ్లు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు ఉన్నారు.

రాజ్యాంగానికి బిజెపి తూట్లు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తులసీదాస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు అన్నారు. అంబేద్కర్ వర్థంతి సందర్భంగా నగరంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరిలిజాన్ని బిజెపి ధ్వంసం చేస్తుందని విమర్శించారు. మరో వైపు రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాల పునర్విభజన సమయంలో శ్రీకాకుళం జిల్లా గిరిజనులకు ఐటిడిఎ లేకుండా చేశారన్నారు. దీనివల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. గిరిజన భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఐటిడిఎను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమ పథకాలను గత ఐదేళ్లుగా రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, జి.సింహాచలం, పి.తేజేశ్వరరావు, నాయకులు ఆర్.ప్రకాష్, ఎ.లక్ష్మి, ఎం.లలిత, మాతల గోవర్ధనరావు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న తులసీదాస్, తదితరులు

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఇసుక లభ్యత పెంచాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విశాఖ, విజయనగరం జిల్లాలు ఇసుక కోసం శ్రీకాకుళం జిల్లాపైనే ఆధారపడి ఉందని, జిల్లా నుంచి ఇసుక లభ్యతను మరింత పెంచాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఇసుక లభ్యత, ధరలు, అక్రమ రవాణా, ఇతర ఫిర్యాదులపై కలెక్టరేట్‌లో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవాణా, తవ్వకం, వ్యయభారం వినియోగదారులపై ఎక్కువగా పడకుండా చూడాలన్నారు. జిల్లాల్లో ఇసుక ధరలపై తరచుగా సమీక్షిస్తామని తెలిపారు. ఇసుక సమస్యలపై ప్రజలు టోల్ ఫ్రీ 18004256012, వాట్సాప్ నంబరు 9701691657ను సంప్రదించవచ్చన్నారు. ఇసుక సరఫరా, ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజల నుంచి మరిన్ని వివరాలు తెలుసుకునేలా వ్యవస్థ పనిచేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తున్న 11 లారీలను ఇటీవల సీజ్ చేశామన్నారు. నిబంధనలు పాటించకపోతే మరిన్ని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు పాటించని రీచ్‌ల నిర్వహణ సంస్థలను బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ఇసుక రవాణాకు బిల్లులు జారీ చేసే విధానం, నకిలీ బిల్లులను గుర్తించే విధానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. రీచ్‌లకు కేటాయించిన సిబ్బంది తప్పక అందుబాటులో ఉండాలని, స్థానికుల నుంచి ఇబ్బందులు, ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఇసుక లభ్యత ఎక్కువగా ఉంటే ధర తగ్గుతుందని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఎడ్ల బళ్లపై ఇసుక తీసుకువెళ్లే వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని, రాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలు జరగకుండా నిఘా పెంచాలని ఆదేశించారు. అన్ని రీచ్‌ల్లో లైట్లు, కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఒలు కృష్ణమూర్తి, సాయిప్రత్యూష, మైన్స్ డిడి మోహనరావు, డిఎస్‌పి వివేకానంద, సిఐలు, తహశీల్దార్లు, రీచ్ నిర్వాహకులు, ట్రాన్స్‌పోర్టు యజమానులు పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

నీతి నిజాయితీతో అప్పగించిన విధులు బాధ్యత, అంకితభావంతో నిర్వర్తించి, నూతనోత్తేజంతో మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి అన్నారు. ఎచ్చెర్ల జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా పరేడ్ కమాండర్ హోంగార్డు శశిభూషణ్ ఎస్‌పికి గౌరవ వందన్నాన్ని సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆధ్వర్యాన నిర్వహించిన రైజింగ్ డే పరేడ్‌ను ఎస్‌పి తిలకించారు. పరేడ్ నిర్వాహణలో 2,3 ప్లేటెన్లు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. పరేడ్ కమాండర్, ప్లేటెన్లు కమాండర్, సిబ్బందికి మెడల్స్ వేసి సత్కరించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు అప్పలనాయుడు సతీమణి పి.భారతికి హోంగార్డులు ఒక రోజు వేతనం రూ.4.50 లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1962లో ఓ కొద్ది మందితో స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డు ఆర్గనైజేషన్ ఇప్పుడు జిల్లాలో 751 మంది మహిళా, పురుష హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. హోంగార్డులు సివిల్, ఎఆర్ పోలీస్ సిబ్బంది కంటే ఎక్కువ ఏమీ కాదని అన్నారు. ఇటీవల గార పోలీస్‌స్టేషన్‌లో రాత్రి విధుల్లో ఉన్న మహిళా హోంగార్డు రాజేశ్వరి పాముకాటుకు గురైన మహిళను గుర్తించి 108 సిబ్బందితో ప్రథమ చికిత్స అందించి ప్రాణాన్ని రక్షించేటట్లు చర్యలు తీసుకోవడం ఆమె గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన హోంగార్డులకు ప్రమాద బీమా కింద రూ.పది లక్షల వరకు వర్తించేటట్లు చర్యలు తీసుకున్నమని, ఇందుకు సహకరించిన డాక్టర్ దానేటి శ్రీధర్, సూడ చైర్మన్ కోరిగాన రవికుమార్ సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 35 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న కృష్ణవేణి, రాజు, కృష్ణమ్మ, విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనురాధ, విశాలాక్షికు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు వివేకానంద, శేషాద్రి, ప్రసాదరావు, సిఐలు ఇమ్మాన్యువల్ రాజు, అవతారం, ఆర్ఐ నర్సింగరావు పాల్గొన్నారు.

మెడల్స్ అందజేస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న కలెక్టర్,

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్‌పి

బడుగు, బలహీనుల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బడుగు, బలహీనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. నగరంలోని అంభేద్కర్ కూడలి వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యాన 68వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు అంభేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. బడుగు, బలహీనుల అభ్యున్నతే లక్ష్యంగా రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. బానిసత్వం, అంటరానితనం, అస్పృశ్యతల నిర్మూలనకు, అణగారిన హక్కుల పరిరక్షణకు, స్వేచ్ఛ, సమానత్వం కోసం నిరంతరాయంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి, దళిత హక్కుల సమితి నాయకులు పోతల దుర్గారావు, గంజి ఎజ్రా, కె.ఎన్.మూర్తి, గణపతి, ఆర్.జి.కోటి, రాయి వేణుగోపాల్ పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాయలంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డిస్‌పి శేషాద్రి, ఎఒ గోపీనాథ్, సిఐలు శ్రీనివాసరావు, నర్సింగరావు పాల్గొన్నారు.

'పల్లె పండగ' పనులపై ప్రత్యేక శ్రద్ధ

డ్వామా పీడీ సుధాకరరావు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

పల్లె పండగ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత పనులు సత్వరమే పూర్తి చేసినందుకు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకరరావు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అజ్జరాంలో జరుగుతున్న పైకప్పు నుంచి వచ్చే నీటిని భూమిలోకి ఇంకింపజేసే పనులతో పాటు గోకులాల పనులను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ పనుల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ రహదారులు, కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో ఉదాసీన వైఖరిని అవలంబించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రౌండ్ అయిన పనులను తక్షణమే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, అదేవిధంగా రోజువారి పనుల ప్రగతిని జిల్లా కార్యాలయానికి సకాలంలో నివేదించాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో ఉపాధి సిబ్బంది సమన్వయం చేసుకొని పనుల పురోగతికి దోహదపడాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలున్నా జిల్లా కార్యాలయానికి తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు బిల్లులను అప్‌లోడ్ చేయాలని, మండలాల వారీగా నిర్దేశించిన టార్గెట్ల మేరకు ప్రతిరోజు కూలీలకు పని దినాలను కల్పించాల్సిందేనని దిశా నిర్దేశం చేశారు. గోకులాల భూగర్భ జల మట్టాన్ని పెంపొందింపజేసే పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్లాంటేషన్ పనులను పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. ఈయన వెంట ఎపిఒ శోభారాణి, ఇసి నారాయణమ్మ, టిఎలు సురేష్, ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న పీడీ సుధాకరరావు

'ఇండియన్ ఆర్మీ కాలింగ్' అరాచకం

- విద్యార్థులను చితగ్గొట్టిన నిర్వాహకుడు రమణ
- వైరల్ అయిన వీడియో
- కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్మీలో చేరేందుకు శిక్షణ ఇస్తున్న ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ నిర్వాహకుడు బి.వి. రమణ విద్యార్థులపై క్రూరంగా వ్యవహరిస్తూ వైర్‌తో కొడుతూ కుటుంబ సభ్యులను బూతులు తిడుతున్న వీడియో వైరలైంది. ఆర్మీలో చేరాలంటే శారీరక దృఢత్వం, మానసిన స్థితి, క్రమశిక్షణ అవసరమన్న కారణంతో విద్యార్థుల శిక్షణ కోసం ఈ సంస్థలో చేరారు. అయితే వారిపై సంస్థ నిర్వాహకుడు బి.వి.రమణ అనుసరిస్తున్న వైఖరి ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. హాస్టల్ గదిలో ఆరుగురు విద్యార్థులను బందించి వారిపై దృఢమైన విద్యుత్ వైరుతో చావగొడుతున్న ఘటన ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ వీడియోను చూస్తే ఆర్మీలో చేరాలంటే ఇలా దెబ్బలు కాయాలా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతోంది. 2023 డిసెంబరు 28న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఆలస్యంగా వైరల్ అవుతున్నాయి. దీంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎక్స్ ద్వారా పోస్టు చేస్తూ కొందరు ఈ వీడియోను పంపించారు. ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి ఈఘటనపై శుక్రవారం విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి విచారణ చేపడుతున్నారు. మరోవైపు జిల్లాలో ఈ వీడియో వైరల్ కావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇండియన్ ఆర్మీ కాలింగ్ పేరుతో బి.వి.రమణ శిక్షణా సంస్థను నెలకొల్పాడు. తొలుత తెలంగాణా రాష్ట్రం కరీంనగర్ కేంద్రంగా నిర్వహించిన ఈ సంస్థను మూడేళ్ల క్రితం శ్రీకాకుళం కేంద్రానికి మార్చారు. ఆర్మీలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు శిక్షణకు చేరి రూ.లక్షల్లో ఫీజులు చెల్లించారు. ఇంటర్మీడియట్ కూడా ఆ సంస్థలోనే అనధికారికంగా నిర్వహిస్తూ శిక్షణ ఇస్తున్న రమణ వారికి ప్రత్యేకమైన డ్రస్ కోడింగ్ ఇచ్చి వివిధ ఫంక్షన్లకు సెక్యూరీటీగా ఉపయోగించేవాడు. ఉన్నతాధికారుల మెప్పు పొందడానికి అధికారిక కార్యక్రమాల్లోను, తీర్థ యాత్రల సమయంలో పోలీసులతో పాటు వీరిని పంపించే వాడు. మూడేళ్లలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఆదాయం పెంచుకునేందుకు వారిని బౌన్సర్లుగా వినియోగించడం మొదలు పెట్టాడు. అందులో భాగంగా 2023 డిసెంబరు 28న నగరంలో వస్త్ర దుకాణం ప్రారంభ సమయంలో సినీ నటీమణులు వచ్చారు. వారు రాక సందర్భంగా వీరిని కాపలాగా వినియోగించడం, ఆ సమయంలో కొందరు యువకులు దుకాణాల్లో బట్టలు దొంగతనం చేశారంటూ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రమణ తన ప్రతాపాన్ని చూపాడు. అందులో ఆరుగురు విద్యార్థులను గుర్తించి వైర్లతో చితక బాదాడు. దీనికితోడు ఆ సమయంలో ఆయన కొడుతుండగా వీడియోలు చిత్రీకరించిన రమణ తరచూ వారికి గుర్తు చేస్తుండేవాడు.

ఈ వీడియో ఏడాది కాలంలో బయట పడింది. ఆయన తన హాస్టల్‌లో కొడుతున్న విద్యార్థి ఇచ్ఛాపురానికి చెందిన సాడి నవీన్‌గా గుర్తించారు. వీడియోలో ఆయన వాడుతున్న పరుష పదజాలం, యుఎస్‌బి కేబుల్‌తో ఒళ్లు చీరేలా కొడుతున్న తీరు, కాలితో తన్నడం ఇదంతా ఆర్మీ శిక్షణలో భాగం కాదని, అతని తీరును తప్పుపడుతున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్‌పి విచారణకు ఆదేశించడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. స్పెషల్ బ్రాంచి పోలీసులు ఇప్పటికే వివరాలు సేకరించి ఎస్‌పికి నివేదించారు. మరోవైపు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



విద్యార్థిని కొడుతున్న రమణ

పాఠశాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- మందస

జిల్లా స్థాయిలో సాండిపూడి హైస్కూల్‌కి ప్రత్యేక స్థానం ఉందని, దీనిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని సాండిపూడి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.85 లక్షలతో నిర్మించిన అదనపు భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఏ మూలన క్రీడలు, క్విజ్ పోటీలు, సైన్సు ఎగ్జిబిషన్లు నిర్వహించిన సాండిపూడి విద్యార్థులు విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పైల సూర్యనారాయణ, ఎంఇఒ ఎం.లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు బి.సుందర్, సర్పంచ్ సిహెచ్.నలిని, ఎంపిటిసి దొడ్డ దమయంతి ఎస్‌ఎంసి చైర్మన్ తలగాన మాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

విద్యార్థి మృతిపై నివేదిక అందించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి దిలీప్ ఆత్మహత్యపై జిల్లా అధికారులు సత్వర నివేదిక అందించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థి మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. పరీక్షల ఒత్తిడి, ఇతర కారణాలపై పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. నివేదికను అనుసరించి తదుపరి చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు.

నేడు మెగా పేరెంట్స్ డే

టెక్కలి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఆలోచనలకు అనుగుణంగా ఈ నెల 7న జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ దినోత్సవం నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు సిద్ధమవుతునారు. డిఇఒ తిరుమల చైతన్య పర్యవేక్షణలో నిర్వహించబోయే దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు సమాయత్తమవుతున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల స్థాయిలో నిర్వహించబోయే ఈ దినోత్సవాన్ని పండగ వాతావరణం మధ్య నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే సంబంధిత ప్రధానోపాధ్యాయులతో విద్యాశాఖ కార్యాలయం నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలు బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను తల్లిదండ్రులతో చర్చించనున్నారు. ఇందుకు కావల్సిన ఏర్పాట్లలో భాగంగా కమిటీలను నియమించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సన్నిహిత సంబంధాలు మెరుగుపర్చేందుకు ఈ మెగా పేరెంట్స్ డే అని ప్రభుత్వం చెబుతుంది. గ్రామాల్లోని పెద్దలను, తల్లిదండ్రులను ఆహ్వానించేందుకు కమిటీలు వేశారు. ఇప్పటికే విద్యార్థుల ప్రగతి నమోదు దృష్ట్యా హోలిస్టిక్ కార్డులను సంబంధిత ఎంఇఒలకు పాఠశాలల వారీగా పంపించారు. మెగా పేరెంట్స్ దినోత్సవాన్ని విజయవంతం నిర్వహించేందుకు కావాల్సిన ఆర్థిక మద్దతుని ప్రభుత్వం ఆందజేయనుంది. ఒక్కో పాఠశాలకు విద్యార్థుల మాజరును బట్టి నిదులను విడుదలను చేసింది. అయితే మెగా పేరెంట్స్ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కీలకమైన తల్లిదండ్రులు హాజరు నమోదుపై సందిగ్ధత నెలకుంది. గ్రామాల్లో ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంట చేతికి వచ్చే సమయంలో ధాన్యం సేకరణ, మిల్లర్లకు ధాన్యం విక్రయించడం వంట్టి పనుల్లో నిమగ్నమయ్యారు. ఏదేమైనా ఉపాధ్యాయులంతా మెగా పేరెంట్స్ డే విజయవంతంపై దృష్టి పెట్టారు.

ప్రారంభిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

4.90 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యం

జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

జిల్లాలో ఈ ఏడాది 4.90 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ ఫ్మర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. మండలంలోని నిమ్మాడ, రావిపాడులలో పౌరసరఫరాల సిఎంఆర్ డెలివరీ పాయింట్ గోదాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా మొత్తం 24 పౌరసరఫరాల గోదాములు ఉన్నాయని, మిల్లుల నుంచి తయారైన బియ్యాన్ని సేకరించి సిఎంఆర్ పాయింట్ల ద్వారా గోదాముల్లో నిల్వ ఉంచుతున్నామని అన్నారు. ముందుగా జిల్లాలోనే నిమ్మాడ నుంచి బియ్యం సేకరణ ప్రారంభిస్తున్నామన్నారు. మిల్లర్లంతా లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డిఒ కృష్ణమూర్తి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.వేణుగోపాల్, సహాయ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.సూర్యప్రకాశరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కె.హరివరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోరాడ గోవిందరావు పాల్గొన్నారు.

118 కేజీల గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్టు, నలుగురు పరారీ

పలాస : సోంపేట (కంచిలి) రైల్వేస్టేషన్ నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు రవాణా చేస్తున్న 118 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని విశాఖపట్నం రైల్వే జిఆర్‌పి సిఐ ఎం.రవికుమార్ తెలిపారు. స్థానిక రైల్వే పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన బిలాప గొమంగో, మందు దొళాయిలను అరెస్టు చేశామని అన్నారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా ప్రాంతంలో ఆరుగురు సభ్యులు 118 కేజీల గంజాయిని కొనుగోలు చేసి ఏడు లగేజ్ బ్యాగ్‌లతో వాహనంలో సోంపేట (కంచిలి) రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారని అన్నారు. ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పలాస ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ ఎం.మాల్యాద్రికి వారి లగేజీ బ్యాగ్‌లను చూసి అనుమామనం వచ్చిందన్నారు. వెంటనే పలాస రైల్వే ఆర్‌పిఎఫ్, రైల్వే జిఆర్‌పిలకు, పోలీసులకు సమాచారం అందించారని చెప్పారు. రైల్వే పోలీసులు గంజాయి స్మగ్లర్లు రైలు ఎక్కుతున్న సమయంలో చాకచక్యంగా గంజాయిని పట్టుకున్నారని అన్నారు. అందులో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, మరో నలుగురు వ్యక్తులు పరారయ్యారని చెప్పారు. వారి కోసం సంయుక్తంగా గాలిస్తున్నామని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న ప్రధాన నిందితుడు ఒడిశా రాష్ట్రం గంజాం ప్రాంతానికి చెందిన గోపాల్‌మాంగో కోసం గాలిసున్నామని పేర్కొన్నారు. ఆయనకు బెంగుళూరు గంజాయి ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ఆయన కనుసన్నల్లోనే గంజాయి రవాణా అవుతున్నట్లు గుర్తించామని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ పోలీసుల లెక్కల ప్రకారం రూ.6 లక్షలు ఉండగా, బహిరంగ మార్కెట్‌లో రూ.20 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేశామని చెప్పారు. అరెస్టు చేసిన ఇద్దరిని విశాఖపట్నం కోర్టులో హాజరుపర్చామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని సిఐ ఎ.రవికుమార్ తెలిపారు. ఆయనతో పాటు రైల్వే జిఆర్‌పి ఎస్‌ఐ ఎస్.కె.షరీఫ్, రైల్వే ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ ఎం.మాల్యాద్రి పాల్గొన్నారు.

గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

మహారాజశ్రీ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) ఆమదాలవలస.
EA:19/2020 EP:15/2017 OS:27/2017

Between:-
గొల్లంగి ఖగేశ్వరరావు మరియు ఇతరులు
.....పిటిషనర్స్/క్లైమేట్స్
And:
1. కోట్ని ఉమామహేశ్వరరావు
....రెస్పాండెంట్లు/డిగ్రీ హెూల్డర్స్
2. పోలుమూరు జనార్ధన్ రావు
.....రెస్పాండెంట్లు/జడ్జెమెంట్ డిటోర్
నోటీసు
To,
పోలుమూరు జనార్దన రావు, S/o లేటు సింహాచలం, వయసు 54 సం॥, నివాసం పాడలి, హిరమండలం మండలం, శ్రీకాకుళం జిల్లా.
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబర్ గల వాజ్యంలో పిటిషన్స్/క్లైమేట్స్ మీపై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తప్పించుకుని తిరుగుతున్నారు. అందువలన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు పై నెంబర్ గల వాజ్యం తే 23-12-2024 దిన వాయిదా వేసి ఉన్నారు. అందువలన వాయిదా **తే 23-12-2024 దిన ఉదయం గం॥ 10:30 లకు** పైకోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేయవలసిందిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున పై పిటిషన్ తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

కింతలి త్రినాధరావు
కింతలి సాయి సాత్విక
న్యాయవాదులు, ఆమదాలవలస,
ఫోన్ 9866640344, 7396795344.

అంబేద్కర్ మార్గం అనుసరణీయం

టెక్కలి రూరల్ : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న షణ్ముఖరావు

శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న డిసిసి అధ్యక్షులు కృష్ణారావు

ఆమదాలవలస : పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

పలాస : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే శిరీష

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్, జూనియర్ కళాశాల వద్ద నున్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక సంఘ సంస్కర్తగా పేరు గాంచారన్నారు. చరిత్ర ఉన్నంతకాలం రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు కలకాలం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో పేడాడ సూరపు నాయుడు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, మండల టిడిపి అధ్యక్షుడు నూక రాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో నున్న జగనన్న ప్రజా సేవా కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఖండాపు గోవిందరావు, కర్నేన నాగేశ్వరరావు, పొడుగు శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, పప్పల అప్పారావు, పూజారి త్రినాథరావు, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నవయుగ వైతాళికుడని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద గల విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, రెడ్డి గిరిజా శంకర్, నాయకులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో

ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో సూపరింటిండెంట్ షకీలా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డిడి సిహెచ్ శ్రీనివాసరావు, ఎడి కె.జాకబ్, ఐవి ఎస్. ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యన...

అంబేద్కర్ వర్ధంతి బార్ అసోసియేషన్ హాల్లో జరిగింది. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిలారి ఈశ్వరరావు, టి.రాధాకృష్ణ, పి.వి.రమణ, పి.సీతమ్మ నాయుడు, మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, బి.మురళీకృష్ణ, న్యాయవాదులు వై.చలపతిరావు, దండాసి రాంబాబు, డాక్టర్ సూరప్పల నాయుడు, గాంధీ, జీవరత్, పలువురు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో...

వైసిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాంమనోహర్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, అందవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, సాధు వైకుంఠరావు, గొండు కృష్ణ, బుక్కూరు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యాన...

నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావు, జిల్లా ఇన్‌ఛార్జి గాధ వెంకట త్రినాధరావులు పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, రాష్ట్ర ఎస్‌సి సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి తెంబూరు మధుసూదనరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కెవిఎల్‌ఎస్ ఈశ్వరి, బచ్చు వెంకటరమణ, మజ్జి మురళీమోహన్, దంత త్రినాధరావు, అంబటి దాలి నాయుడు, బేరి వెంకట్రావు, అనుపోజి రవికుమార్, గుంట బారిక అప్పారావు, గొల్లపల్లి దాలయ్య, చాన్ బాషా, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎచ్చెర్లలో దళిత సంఘం ఆధ్వర్యంలో యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పొందూరు: స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో పొందూరు, జి.సిగడాం ఎస్‌సి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి రేగిడి గవరరాజు, ఉపాధ్యక్షులు సీర రాము, పోతయ్య, రామి నాయుడు, ఎర్రయ్య, సీర శ్రీను, బంగారు రాజు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : దళిత మహాసభ రణస్థలం మండలశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టి.సీతారాం, స్థానిక సర్పంచ్ బవిరి రమణ, ముక్క ఆదినారాయణ, మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాము మాస్టరు, డి.కుసుమ, జి.సింహాద్రి, కె.అప్పారావు, అధ్యక్షులు డి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె.రాము, కె.రాజయ్య, కె.సీతారాం, సింక శివ, కె.కుమార్, జి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: యువతకు అంబేద్కర్ ఆదర్శనీయుడని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ మేరకు మండలంలోని ఇద్దివానిపాలెంలో ఎంఇఒ ధనుంజయ మజ్జి, హెచ్‌ఎం తనూజ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి రాజేశ్వరరావు, బొరివంకలో మండల దళిత సంఘం అధ్యక్షుడు మద్దిలి కేశవరావు, ఎంపిటిసి డి.సతీష్, బలగ నారాయణమూర్తి, బలగ ధర్మారావు, బలగ సూర్యనారాయణ, బెజ్జిపుట్టుగలో పొందల కృష్ణారావు, ఎఒ నరసింహమూర్తి, గొండ్యాల రామూర్తి, బార్ల జగన్నాథం, స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో ప్రిన్సిపాల్ బిందు మాధవి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పోలాకి: పోలాకిలోని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, డోల సుదర్శనరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, టిడిపి నాయకులు బైరి భాస్కరరావు, ఎల్.రాంబాబు పాల్గొన్నారు.

మందస : మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్‌సి వీధిలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానికులు బి. పురుషోత్తం, టి.గోపి, పి.అభిరామ్, ఆర్.ధనరాజు, టి.వసంత్, బి.కమలమ్మ, రాజేశ్వరి, మందసలో అంబేద్కర్ విగ్రహానికి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోహనరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి రూరల్ : స్థానిక ఆది ఆంధ్రా వీధిలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొల్లి ఎర్రయ్య, యర్రా వెంకటరావు, దాసరి వైకుంఠరావు, పెనిమింటి రామారావు, ఎర్రా గురుమూర్తి, ఎర్రా కొండలరావు పాల్గొన్నారు.

అలాగే స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నందిగా ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కురుమాన బాలకృష్ణ పాల్గొన్నారు.

నందిగాం : స్థానిక బజారు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.బాలకృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి జె.జయరాం, దళిత సంఘ నాయకులు ఎ.లోకనాథం, ఎ.సురేష్, సింగపురంలో మాల మహానాడు నాయకులు డి. తిరుపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కోటబొమ్మాళి: స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల అధ్యక్షుడు బోయిన రమేష్, టిడిపి కల్లి నాగయ్యరెడ్డి, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేవాది సింహాద్రమ్మ, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, చల్ల చిరంజీవి, సామ సంజీవరావు, దువ్వారపు సింహాచలం, చింతల సింహాచలం, కరజాన భాస్కరరావు పాల్గొన్నారు.

కొత్తూరు : కొత్తూరులోని అంబేద్కర్ విగ్రహానికి దళిత మహాసభ నాయకులు జి.జమ్మయ్య మస్టారు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ముగడ మహేంద్ర కుమార్, తలచంద్ర రాంబాబు, టొంపల తిరుపతిరావు, బొడ్డేపల్లి కృష్ణారావు, బి.గుమ్మయ్య, బొడ్డేపల్లి రామకృష్ణ, పడాల నాగ భూషణరావు, గుడబండి పోలయ్య, మహేష్‌బాబు పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందరమ్మ, అధ్యాపకులు డాక్టర్ బేపల సతీష్‌కుమార్, కందిగోళ్ల, ఎ.రామారావు, లూక్‌పాల్, గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బి.రూపావతి, చాకిపల్లి కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ, టిడిపి కార్యాలయంలో మాజీ ఎంపిపి మట్ట సుందరమ్మ, అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘ జెఎసి నాయకులు బసవల ధనుంజయరావు, చల్లా రామారావు, చింతాడ శ్రీనివాస్, కుప్పిలి కామేశ్వంరావు, సోమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పలాస : కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గౌతు శిరీష పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్ పాల్గొన్నారు. స్థానిక ఇందిరా కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిహెచ్.వేణుగోపాల్, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి, బొడ్డపాడులో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్, టీచర్స్ డెమోక్రటిక్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కోత ధర్మారావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య తదితరులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు, పిఒడబ్ల్యు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గిరిజన సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- మందస

మండలంలోని టంగరపుట్టి పంచాయతీలోని గిరిజన సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు సవర ఫాల్గుణరావు కోరారు. స్థానిక సచివాలయంలో కార్యదర్శి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికోల–అంబుగాం గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మందసలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలని కోరారు. పవర్ బోరు ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. గిరిజన భూములు సంరక్షణ చట్టం 1/70ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎస్.రంగారావు, ఎస్.మోహనరావు, ఎస్.ధనుంజయ, ఎస్.విజయ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : జగన్‌తో మాట్లాడుతున్న జగన్నాయకులు

జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు

పోలాకి: మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కష్ణదాస్‌తో కలిసి ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుతం పరిస్థితులను వివరించారు. రాబోయే రోజుల్లో వైసిపి మరింత బలోపేతం చేయాలని జగన్ దిశానిర్దేశం చేశారు.

సంతబొమ్మాళి : మాజీ సిఎం జగన్‌ను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, భావనపాడు సర్పంచ్ బి మోహన్ రెడ్డి కలిశారు.

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి- కవిటి

కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యాన శుక్రవారం విద్యార్థులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్–ఎస్ పిఒ జె.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, ఉగాదినాయుడు, బి.శ్రీనుబాబు, డి.అనసూయ, కె.కరుణశ్రీ పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో బిల్లుల చెల్లింపు

ప్రజాశక్తి- ఆమదాలవలస

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ మీటరు బిల్లు తీసిన వెంటనే ఆ బిల్లు కింద ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్‌శాఖ పట్టణ ఎఇ జి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎంలోగాని స్కాన్ చేసి విద్యుత్ బిల్లును సులభతరంగా చెల్లించవచ్చునన్నారు. వినియోగదారుడికి ఇచ్చిన వ్యవధి తరువాత ఆ బిల్లు మీద ఉన్న క్యూఆర్ కోడ్ పని చేయదని, అలాగే నలిగిపోయిన స్కాన్ అవ్వదన్నారు. బిల్లు రీడర్ బిల్లు ఇచ్చిన వెంటనే స్కాన్ చేసి త్వరితగతిన కరెంటు బిల్లు చెల్లించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించు కోవాలన్నారు.

పలాస : మాట్లాడుతున్న ఎంపిడిఒ వసంతకుమార్

గ్రామాల అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

పేదరిక నిర్మూలన, ఆరోగ్యపరమైన గ్రామం, బాలలు స్నేహపూర్వక, నీటి సమృద్ధి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చామని ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి తెలిపారు. సమాజంలో అన్ని తరగతి ప్రజలకు ప్రగతి ఫలాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు సుస్థిర అభివృద్ధి శుక్రవారం అన్ మండల మాస్టర్ ట్రైనీలకు, డివిజనల్ స్థాయి శిక్షణ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిఒ అలివేలు మంగమ్మ, డిఎల్‌పిఒ గోపీబాల, జిల్లా పరిశీలకులు సామర్లకోట ప్రసాద్, డిటిఎం లోకనాథం, డిపిఎం కిరణ్, ఎడిపిఎం కిషోర్, విస్తరణాధికారి కె.సింహాద్రి పాల్గొన్నారు.

పలాస: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రతి మండలంలో 9 అంశాలతో కూడిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని పలాస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిడిఒలు వసంతకుమార్, ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. మండలంలోని పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ పరిధిలోని మండల స్థాయి అధికారులకు పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం లేని గ్రామం, ఆరోగ్య వాతావరణం, బాలల స్వేచ్ఛపూర్వక, నీరు, మౌలిక సదుపాయాలు కలిగిన, సామాజిక న్యాయం, భద్రత, మహిళా స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించిన లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రతి అధికారీ పనిచేయాలన్నారు. సమావేశంలో మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ శంకరరావు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా మారాలి

పోలాకి : మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా మారాలని జిల్లా ప్రాజెక్టు అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన మండల సమైక్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలందరూ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను డిజిటల్ కామర్స్ ద్వారా అమ్మకాలు చేయటానికి ఒక ప్లాట్‌ఫారం ఏర్పాటు చేసిందన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎసి కొండలరావు, ఎపిఎం రాజారావు, అధ్యక్షులు వెంకటలక్ష్మి, శిమ్మ లక్ష్మి, ఎల్.సి.బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

పనులను పరిశీలిస్తున్న నాయకులు

ముమ్మరంగా సిసి రోడ్లు

మందస : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో స్థానిక సాయిబాబ కాలనీ నుంచి శ్మశనానికి వెళ్లే రోడ్డు పనులు ముమ్మరంగా చేడపతున్నారు. ఈ పనులను ఉమ్మడి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి సంతోష్‌పండా, మండల టిడిపి నాయకులు డొంకూరు తిరుపతి, రాజాన, మహేష్‌లు శుక్రవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, ఎమ్మెల్యే గౌతు శిరీష్ పర్యవేక్షణలో సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు.

హాస్టళ్ల మరమ్మతులకు నిధులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలోని ప్రభుత్వ భవనాల్లో ఉన్న సాంఘిక సంక్షేమ వసతిగృహాల మరమ్మతులకు రూ.33.33 లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మంజూరైన నిధులను ఉపయోగించి సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆధునికరించనున్నట్లు తెలిపారు. నిధులను మంజూరు చేసిన సిఎం చంద్రబాబు నాయుడు, సోషల్ వెల్ఫేర్ సచివాలయ వాలంటీర్ వ్యవస్థ శాఖా మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయ స్వామికి ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పాతపట్నం

ఉపాధ్యాయ, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మంచు కరుణాకరరావు, ఎంపిడిఒ చంద్రకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని కొరసవాడ ఉన్నత పాఠశాలను వారు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమావేశంలో మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ముందస్తుగా తయారు చేసుకుని నడిపించాలన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్, హెల్త్ కార్డులు విద్యార్థులందరికీ అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సింహాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యుబి యాజమాన్య ప్రతినిధులు

యుబి పరిశ్రమను విస్తరించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని బంటుపల్లి పంచాయతీలో ఉన్న యునైటెడ్ బెవరీస్ (బీరు) పరిశ్రమను విస్తరించాలని, అందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యుబి పరిశ్రమ ఆలిండియా ఎండి వివేక గుప్తా, సీనియర్ డైరెక్టర్ విగేట్ మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుబి పరిశ్రమను విస్తరణ చేసి ప్రొడక్షన్ పెంచి పరిశ్రమ విస్తరణ చేపట్టాలన్నాని యాజమాన్యం ప్రతినిధులకు తెలిపారు. ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని వసతులకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం ప్రతినిధులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

లావేరు : రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహశీల్దార్

ప్రతి భూ సమస్యా పరిష్కారం

ప్రజాశక్తి- లావేరు

రైతు సదస్సుల్లో రైతులకు ఉన్న అన్ని రకాల భూసమస్యలు పరిష్కరించబడతాయని తహశీల్దార్ ఎన్ని జోగారావు అన్నారు. మండలంలోని తాళ్లవలసలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తాళ్లవలసలో మొత్తం 50 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, డిటి తిరుపతిరావు, మండల సర్వేయర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రాపర్తి అప్పలరాజు, మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్, దారపురెడ్డి కూర్మారావు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : వైసిపి పాలనలో భూమి రికార్డులను తారుమారు చేసి గందగోళానికి గురి చేశారని, వాటిని సరిచేయడానికి టిడిపి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని మెట్టూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. సమావేశంలో డిటి మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు సురాడ మోహనరావు, మాజీ వైస్ ఎంపిపి దాసరి జెజెరావు, ఎంపిటిసి సురేఖ, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బుల్లోజు శశిభూషణ్, దుర్యోధనరెడ్డి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలోని పురుషోత్తంపురంలో సమగ్ర భూ సర్వే చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. గ్రామంలో తహశీల్దార్ ఎన్.వెంకటరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారుర. కార్యక్రమంలో డిటిలు శ్రీహరి, సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు పత్రీ తవిటయ్య, వార్డు ఇన్‌ఛార్జి గాలి పాపారావు, రంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కవిటి: రెవెన్యూ సదస్సులతో ఎప్పటినుంచో పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కారం అవుతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రత్యేక అధికారి పద్మావతి అన్నారు. మండలంలోని నెలవంకలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.మురళీమోహనరావు, డిటి ఎం.కృష్ణమూర్తి, ఆర్ఐ కె.రమణమూర్తి, సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రాహి, సర్పంచ్ ప్రతినిధి కుమార్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దువ్వ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని బెజ్జిపల్లి, పోలవరం గ్రామాల్లో తహశీల్దార్ బి.సోమేశ్వరరావు, డిటి ఆర్.రామారావులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో టి.మహేష్, డి.ధనుం జయరావు, టి.నరసింహులు, టి.సీతారాములు పాల్గొన్నారు.

కొత్తూరు : వినతులు స్వీకరిస్తున్న తహశీల్దార్

కొత్తూరు: మండలంలోని పొన్నుటూరు, రాయల గ్రామాల్లో తహశీల్దార్ రవిచంద్ర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతుల నుంచి 80 భూ సమస్యలపై దరఖాస్తులు అందినట్లు తెలిపారు. సర్పంచ్ ఎద్దు చామంతి, అర్ఐ లక్ష్మణ రావు, టిడిపి నాయకులు సంతోష్ కుమార్ తదితరులున్నారు.

పలాస: మండలం రంగోయి, మామిడి మెట్టు, వీరభద్ర పురం, కొత్త జగదేవు పురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో 87 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ కల్యాణ చక్రవర్తి చెప్పారు. కార్యక్రమంలో పలాస రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ వాయిలపల్లి సునంద, మండల సర్వేయర్ గిరి ప్రసాద్, ఆర్ఐలు కంచరాన ఖగేష్, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు మహిళ మృతి

రమణమ్మ మృతదేహం

టెక్కలి రూరల్ : మండలంలోని పిట్టల సరియకు దాసరి రమణమ్మ (55) పాముకాటుకు మృతి చెందింది. శుక్రవారం ఉదయం పొలంలో వరి కోత కోస్తుండగా పాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు108లో టెక్కలి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. భర్త గతంలో మృతి చెందిగా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి మృతి

గోపి (ఫైల్)

కోటబొమ్మాళి: మండలంలోని లఖందిడ్డి పంచాయతీ తలగానిపేటకు చెందిన వడిసి గోపి (34) ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం తన పొలంలో ట్రాక్టర్‌కు రోటావిటర్ అమరుస్తున్నాడు. ఈ సమయంలో ట్రాక్టర్ స్టాటింగ్‌లో ఉండి గేరుపడి బోల్తా పడింది. దీంతో గోపీ ట్రాక్టర్ కింద ఉండిపోవడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, కుమార్తె పల్లవి, కుమారుడు ప్రవీణ్‌లు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం కొత్తూరు సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ వి.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

బెల్లం ఊటలు ధ్వంసం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని మరలో శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించామని టెక్కలి ఎక్సైజ్ సిఐ మీరా సాహెబ్ తెలిపారు. ఈ దాడుల్లో 2,300 లీటర్లు పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారు చేస్తున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో టెక్కలి, కోటబొమ్మాళి, నరసన్నపేట ఎక్సైజ్ ఎస్ఐలు సత్యనారాయణమూర్తి, గురుమూర్తి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సీజ్

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని లబ్బలో గురువారం 660 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ ఎస్ఐ బి.రామారావు ఆధ్వర్యాన శుక్రవారం పటుకున్నారు. జామి సురేష్ ఇంటి వద్ద బియ్యాన్ని వ్యాన్‌లోకి ఎక్కిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ బియ్యాన్ని ఒడిశా రాష్ట్రానికి తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. ఈ బియ్యాన్ని సరుబుజ్జిలి ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించామని సిఎస్‌డిటి సిహెచ్. భీమారావు తెలిపారు. సంతోష్ కుమార్ అరెస్టు చేసి వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించా మన్నారు.

పశువుల పట్టివేత

కోటబొమ్మాళి: మండలంలోని చలమయ్యపేట సమీపంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. మినీ వ్యాన్‌లో నాలుగు ఆవులు, ఐదు దూడలు అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బడ్డి సింహాచలం, పశువుల వ్యాపారి రావాడ శంకరరావును అదుపులోకి తీసుకొని పశువులను విశాఖపట్నం జిల్లా కొత్తవలసకు చెందిన గోశాలకు తరలించారు. దీనిపై ఎస్ఐ వి.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డిఎస్‌పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఢిల్లీరావు

డిఎస్‌పిని కలిసిన ఢిల్లీరావు

పలాస : కాశీబుగ్గ డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి వి.వెంకట అప్పారావుకు తెలుగు యువత మండల అధ్యక్షుడు, బొడ్డపాడు జైభీం యువజన సంఘం అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు గర్తం తులసీరావు, బొడ్డు దుష్యంత్, బొడ్డు జగన్, నౌపుగాపు గంగాధర్, మద్దిల రాజారావు ఉన్నారు.

దుస్తులను పంపిణీ చేస్తున్న మోహన్

దుస్తులు పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ : లైన్స్‌క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యాన నగరంలోని నిరాశ్రయుల వసతి గృహంలో నిరుపేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ మెంటార్ నటుకుల మోహన్ హాజరయ్యారు. నిరాశ్రయులకు, పిల్లలకు, వృద్ధులకు పండ్లు, అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు డా.బొడ్డేపల్లి సురేష్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమా శంకర్, బొట్టా సాయి, శివతేజ, జోగి రాజు, పొడుగు చరణ్, పొడుగు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

పాతపట్నం: మండలంలోని కొరసవాడలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యాన ఎపి శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సలహా మేరకు శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక ఐసిటిసి కౌన్సిలర్ బాబూరావు హెచ్‌ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది లక్షణాలు ఏఆర్‌టి మందులు ఆవశ్యకత గురించి వివరించారు. సిఎఫ్ఐ లింక్ వర్కర్ జిల్లా రిసోర్స్‌పర్సన్ హనుమంతు నాగభూషణరావు మాట్లాడుతూ హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులకు వివక్ష చూపరాదన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూడాలని తహశీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కర ఉమ, మాజీ సర్పంచ్ ఎం.రామారావు, ఎంపిటిసి మాజీ సభ్యులు కె.అప్పారావు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, కార్యదర్శి కృష్ణంరాజు, విఆర్‌ఒలు తిరుపతిరావు, ఎం.వేణు, జోనల్ సూపర్‌వైజర్ పి.సుధాకర్ పాల్గొన్నారు.

సిఎంకు కృతజ్ఞతలు

మెళియాపుట్టి : బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.270 కోట్లు కేటాయించడంపై రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.జె.ఎస్.ప్రతాప్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేయడాన్ని కొనియాడారు. ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను బ్రాహ్మణ సంక్షేమానికి, బ్రాహ్మణులకు అందజేయాలని హౌత్సాహిక వ్యాపారులకు ప్రోత్సహించాలని కోరారు. గరుడ స్కీమ్ పునరుద్ధరణ చేయాలన్నారు. విదేశాల్లో విద్యను అభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

వజ్రపుకొత్తూరు: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పర్యటించి పలు దుఖాణాలపై దాడులు చేయగా అమలపాడుకు చెందిన ఎస్. సత్యన్నారాయణ అక్రమంగా ఏడు మద్యం సీసాలతో పట్టుబడినట్లు సిఐ మల్లికార్జునరావు తెలిపారు. సదరు వ్యక్తి నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుని మృతిపై దర్యాప్తు చేపట్టాలి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం సర్దుబాటు చేసే క్రమంలో ఉపాధ్యాయుడు ఎజాజ్ అహ్మద్ అనుమానస్పద మృతి చెందడం బాధాకరమని ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. ఎజాజ్ అహ్మద్ మృతికి సంతాప సూచకంగా మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుడి మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించే సమగ్ర చట్టం రూపకల్పన చేయాలని కోరారు. మృతుని కుటుంబ

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, వెంకటరెడ్డి, కె.త్రినాథరావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, టి.విజయలక్ష్మి, బి.నాగమణి, కె.తవిటిరెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, శంకరరావు, గోపాలరెడ్డి, కమలకుమారి, సుశీలాదేవి, సాయిశివాని, కృష్ణ, త్రివేణి పాల్గొన్నారు.

పశుగణన చేస్తున్న పశువైద్యాధికారులు

పశుగణన పరిశీలన

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

గ్రామాల్లో చేపడుతున్న అఖిల భారత పశుగణను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణన పర్యవేక్షణ అధికారి జి. నారాయణరావు అన్నారు. మండలంలోని కిష్టుపురం, కొత్తపేట, కోటబొమ్మాళి గ్రామాల్లో నిర్వహిస్తున్న పశుగణనను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్కలి డివిజన్‌లో 109 ఎన్యుమరేటర్లు 925 గ్రామాల్లో 2,98,907 కుటుంబాలకు పశుగణన చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 379 గ్రామాల్లో 1,22,188 కుటుంబాల్లో పశుగణన చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.లోకనాథం, కురుడు పశువైద్యాధికారి ఎల్.కిరణ్‌కుమార్, సహాయకులు కె.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు ప్రాధాన్యం కల్పించాలి

ప్రజాశక్తి- పొందూరు

బాలికల విద్యకు ప్రాధాన్యం కల్పించాలని ఎంపిడిఒ మీసాల మన్మధరావు, ఎస్ఐ సత్యనారాయణలు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కిశోరి బాలికల వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు నియంత్రించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కిశోరి బాలికల చదువు, ఆరోగ్యం, పరిశుభ్రత, అక్రమరవాణా, స్వీయరక్షణ, బాల్యవివాహాలు, పోక్సోచట్టం తదితర అంశాలపై గ్రామస్థాయి రిసోర్స్ గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఒ అనురాధ, ఐసిపిఎస్

మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

ప్రతినిధులు నాయుడు, రత్నకుమారి, ఉపాధ్యాయులు మధుబాబు, ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ప్రతీ పల్లెకు సిసి రోడ్లు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పల్లెపల్లెకు సిసి రోడ్లు టిడిపి హయాంలో నిర్మిస్తున్నామని మండల మత్స్యకార సంఘ నాయకులు వంక రామారావు అన్నారు. మండలంలోని చిన్నసైనివానిపేటలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా రూ.2.25 లక్షలతో 80 మీటర్ల సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. పల్లెవూరు పంచాయతీ హుకుంపేట, పల్లివూరు తదితర గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తయ్యాయని అన్నారు. కార్యక్రమంలో మురిపింటి పాపారావు, నూకల తులసీరావు, లండ వాసు పాల్గొన్నారు.

గొర్రెల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి- రణస్థలం

వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లోనూ రైతులు లాభాలు పొందుతున్నారు. పాడి, పౌల్ట్రీ పరిశ్రమతో పోలిస్తే గొర్రెల పెంపకంలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం లభిస్తుంది. అయితే, ఇందులో ఆదాయం పొందాలంటే గొర్రెల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని రణస్థలం పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు బుడుమూరు దుర్గారావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత సామర్థ్యాన్ని చూసి, ఎక్కువ పిల్లలను పెట్టే గొర్రెలను ఎంచుకోవాలని, ఆడ గొర్రెలు ఏడాదిన్నర

మాట్లాడుతున్న దుర్గారావు

వయసు, 8 నుంచి 10 కిలోల బరువు ఉన్నవి ఉత్తమని, పొట్టేలు రెండేళ్ల వయసు, 10 నుంచి 15 కిలోల బరువు ఉండాలన్నారు. గొర్రెలను సంతలో కాకుండా రైతుల మంద నుంచి కొనడం మంచిదన్నారు. రెండు ఈతలకు మధ్య ఎక్కువ సమయం తీసుకునే గొర్రెలు తీసుకోవద్దని సూచించారు. చూడి, మొదటిసారి ఈనిన గొర్రెలను తీసుకుంటే.. మంద పెరిగే అవకాశం ఉంటుందన్నారు. విత్తనపు పొట్టేలు, బలంగా, ఎత్తుగా ఉండి, ఎక్కువ పిల్లలకు జన్మనిచ్చే సామర్థ్యంతో ఉండాలన్నారు. కవల పిల్లల నుంచి వచ్చిన పొట్టేళ్ల ఎంపిక మంచిదని, మందలో ప్రతి 30 ఆడ గొర్రెలకు ఒక విత్తనపు పొట్టేలు ఉండేలా చూసుకోవాలని సూచించారు.

మత్తు పదార్థాలతో అనర్థం

ఆమదాలవలస : మత్తు పదార్థాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె. వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ వద్ద సంకల్పం పేరిట గంజాయి, వివిధ రకాల మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మత్తుకు అలవాటు పడితే జీవితం చిత్తు అవుతుందన్నారు. గంజాయి విక్రయించే వారి వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. 18 ఏళ్లలోపు విద్యార్థులు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జి.రాజేంద్రప్రసాద్, పాఠశాల హెచ్ఎం కె.ఎ.రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

అలరించిన నృత్యం

ఇచ్ఛాపురం: తిరుమల తిరుపతి దేవస్థానం తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఈ నెల 2 నుంచి 3వ వరకు, శిల్పారామంలో 5న వాహన సేవలో ఇచ్ఛాపురానికి చెందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీకి చెందిన చిన్నారుల కూచిపూడి నృత్యం అలరించాయి. చిన్నారులకు చక్కటి అవకాశాన్ని అందించిన టిటిడి యాజమాన్యానికి, నాట్యాచార్య ఏలేశ్వరపు శ్రీనివాసులు మాస్టర్‌కి చిన్నారుల తల్లిదండ్రుల తరుపున అకాడమీ అధ్యక్షులు చిన్న గురుస్వామి, జయలక్ష్మి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాట్య గురువు శృతి పట్నాయక్ శైలు, జయలక్ష్మి, శ్వేత, జాగృతి, ప్రీతి కుసుమ, మధుశ్రీ, జ్వాల, స్రవంతి, దీక్షిత, జైత్రీ, తనుశ్రీ, హారిక, సాయి దీక్షిత, సౌమ్య, సేనాపతి శాన్విక, సేనాపతి నికిత, శోభన, పల్లవి, కావేరి, సంజన పాల్గొన్నారు.

పంటల బీమా తప్పనిసరి

పోలాకి: రైతులు తాము పండించిన పంటలకు తప్పనిసరిగా బీమా చేయాలని ఎడిఎ రవీంద్ర భారతి సూచించారు. మండలంలోని గొల్లలవలస రైతు సేవా కేంద్రంలో ప్రధానమంత్రి ఫసల బీమా యోజన పథకంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటలకు బీమా అనేది రక్షణ కవచం లాంటిదని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం రైతులను ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎఒ చిరంజీవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తో మాట్లాడుతున్న గణపతిరావు

వైసిపిలోకి గణపతిరావు

టెక్కలి : మండలంలోని మోదుగువలసకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మోదుగువలస గణపతిరావు వైసిపిలో చేరారు. ఈ మేరకు వైసిపి నాయకులు, మాజీ సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీతీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ

పలాస: మండలంలోని గొల్ల మాకనపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో కోరాడ పాపమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త కోరాడ గంగయ్య ఆర్థిక సహకారంతో సరస్వతి దేవి విగ్రహాన్ని నిర్మించారు. ఈ విగ్రహాన్ని కుటుంబ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆనందరావు, కోరాడ ధనరాజు, కుత్తుం వినోద్‌కుమార్ పాల్గొన్నారు.